

2


www.ninadam.co.in



# నినాదం

నిఖార్సైన జర్నలిజం

సోమవారం 11 మార్చి 2024 | తెలంగాణ ప్రాంతీయం | పేజీలు : 08




ఘటనా స్థలంలో వాహనదారులు

# పట్టించుకోని అధికారగణం

## పోయిన మరో ప్రాణం



నినాదం

ఆ యూటర్న్ లైఫ్‌కు.... రాంగ్ టర్న్

నినాదం రాసిన కథనం

- కన్నాల యూటర్న్ వద్ద ఘోర రోడ్డు ప్రమాదం
- లారీ ఢీకొని ఒకరు మృతి, మరొకరి స్థితి విషమం
- 8కి చేరిన రోడ్డు ప్రమాదమృతుల సంఖ్య
- ఎన్‌హెచ్‌ఏ అధికారులపై స్థానికుల ఆగ్రహం

**మంచిర్యాల ప్రతినిధి మార్చి 10( నినాదం న్యూస్) :** మంచిర్యాల జిల్లా, బెల్లంపల్లి మండలం, కన్నాల యూటర్న్ మరో ఇద్దరిని ప్రమాదంలో పడేసింది. ఒకరు ప్రాణాలు కోల్పోగా మరొకరి పరిస్థితి విషమంగా ఉంది. తిరుమల వెంచర్ సమీపాన గల హెచ్ పి పెట్రోల్ బంక్ ఎదురుగా ఉన్న సదరు యూటర్న్ వద్ద తరచూ ప్రమాదాలు సంభవించి, అనేకమంది ప్రాణాలు పోతున్నాయని రెండురోజుల క్రితమే 'నినాదం' రాసింది. ఈ క్రమంలోనే తాజాగా ఆదివారం రాత్రి ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. ప్రమాదంలో (హెచ్ ఆర్38జడ్ 6050) నెంబరు గల లారీ(టిఎస్ 20 డి 2289) బైక్ ను వెనుక నుండి బలంగా ఢీకొట్టింది. దీంతో కొమురం భీం జిల్లా రెబ్బన మండలం పైకాచిగూడకు చెందిన మంజు వినేష్ (25)సంఘటన స్థలంలోనే మృతి చెందగా, తాండూరు మండలం అన్నారం గ్రామానికి చెందిన బాలక్రిష్ణ పరిస్థితి విషమంగా ఉందని వైద్యులు తెలిపారు. పోలీసులు స్థానికుల సహాయంతో మెరుగైన చికిత్స కోసం అతన్ని ఆంబులెన్స్‌లో మంచిర్యాల ఆసుపత్రికి తరలించారు.సమాచారం అందుకున్న రూరల్ సిఐ అఫ్జలొద్దీన్,తాళ్ల గురిజాల ఎస్ఐ నరేష్ లు సంఘటన స్థలం వద్దకు చేరుకొని వివరాలు సేకరించారు. కేసు నమోదు చేసి తదుపరి దర్యాప్తు చేపట్టారు.తరచూ ప్రమాదాలకు నిలయమైన ఈ యూటర్న్ విషయమై నేషనల్ హైవే అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని స్థానిక ప్రజలు ఆరోపించారు.ఇంకెంత మంది

మిగతా2లో



మృతిచెందిన వినేష్

## రూ 280.85 కోట్లతో
# పలు అభివృద్ధి పనులు

వరంగల్ మహా నగరంలో పలు పనులకు

ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు చేసిన మంత్రులు



వివరాలు 2లో



# బీఆర్ఎస్‌కు భారీ షాక్...

బీజేపీలో చేరిన మాజీ ఎమ్మెల్యే ....

హైదరాబాద్‌లో బిజెపి రాష్ట్ర నాయకుల సమక్షంలో చేరిక

సూర్యాపేట జిల్లా వ్యాప్తంగా పుంజుకుంటున్న బిజెపి



# కాంగ్రెస్‌తోనే గ్రామాల అభివృద్ధి

- భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు
- ఐదు కోట్ల అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు

**జయశంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి మార్చి 10 నినాదం న్యూస్ :** కాంగ్రెస్ ప్రభుత్వం లోనే గ్రామాల అభివృద్ధి జరుగుతుందని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు అన్నారు. రేగొండ మండలంలోని పలు గ్రామాల్లో ఆదివారం ఐదు కోట్ల 15 లక్షల అభివృద్ధి పనులకు భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు ముఖ్యఅతిథిగా హాజరై శంకుస్థాపనలు చేశారు. మండలంలోని బాగిర్తిపేట ఎక్స్ రోడ్ వద్ద హనుమాన్ ఆలయానికి కాంపౌండ్ వాల్ నిర్మాణానికి శంకుస్థాపన, కొత్తపల్లి బి గ్రామంలో 10 లక్షల రూపాయలతో సిసి రోడ్ నిర్మాణానికి శంకుస్థాపన, గోరికొత్తపల్లి మండలం జగ్గయ్యపేట గ్రామంలో రూ. ఐదు లక్షలతో గ్రామపంచాయతీ ప్రహరీ గోడ నిర్మాణానికి శంకుస్థాపన, చిన్న కొడేపాక గ్రామంలో మూడు కోట్ల 60 లక్షలతో పెద్ద చెరువు మరమ్మత్తు పనులకు శంకుస్థాపన, రేగొండ మండలంలోని రూపురెడ్డిపల్లి గ్రామాలలో 10 లక్షల రూపాయలతో రామాలయం ప్రహరీ గోడ నిర్మాణానికి శంకుస్థాపన, 49 లక్షలతో దమ్మన్నపేట పెద్ద చెరువు మరమ్మత్తు పనులకు శంకుస్థాపన, రేపాకపల్లి చెరువు మరమ్మత్తులకు 50 లక్షల రూపాయలతో చేపట్టేందుకు శంకుస్థాపన, మడతపల్లి పెద్ద చెరువు మరమ్మత్తు పనులకు కోటి యాభై లక్షల నిధులు మంజూరు కాగా శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆ గ్రామాల్లో ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు మాట్లాడుతూ వర్షాకాలంలో విపత్తు సంభవించి నియోజకవర్గంలో 124 చెరువులు తెగిపోయి రైతులు తీవ్ర ఇబ్బందులకు గురయ్యారు. గత పాలకులు గత ప్రభుత్వం చెరువుల మరమ్మత్తులకు ఎలాంటి నిధులు మంజూరు చేయకపోవడం దురదృష్టకరమని అన్నారు. వానకాలం పంటలు పోయి ఆ రైతన్నలు కనీసం వ్యాసంగి పంటలు వేసుకున్నప్పటికీ కాలేశ్వరం ప్రాజెక్టు కొట్టుకుపోయి మూడు పిల్లర్లు కుంగిపోవడంతో నీళ్ల చుక్క లేకపోవడం భూగర్భ జలాల్ అంటుకుపోవడం పంటలు ఎండిపోయే పరిస్థితి దాపురించిందని ఆందోళన వ్యక్తం చేశారు. అయినప్పటికీ రైతులను ఆదుకునేందుకు ప్రత్యామ్నాయ చర్యలు చేపట్టేందుకు అహర్నిశలు కృషి చేస్తున్నానని అన్నారు. ఎస్సారెస్పీ కాలువలు మరమ్మతులు చేపట్టి నీళ్లు అందించేందుకు కృషి చేస్తానని అన్నారు. ఇరిగేషన్ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి తో మాట్లాడి ప్రతి పంటకు నీళ్ల అందించడానికి ప్రయత్నం చేస్తానని అన్నారు. నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తానని హామీ ఇచ్చారు. అంతర్గత రోడ్లు సిసి రోడ్లు చెరువులు ప్రతి ఒక్కటి అభివృద్ధి చేసి రైతులను ప్రజలను ఆదుకుంటానని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ పున్నం లక్ష్మీ రవి, కాంగ్రెస్ జిల్లా నాయకులు నాయిని సంపత్ రావు, పుల్లూరి బాబురావు, సూరం వీరేందర్, గుటోజు కిష్టయ్య, ఇప్పకాల నరసయ్య, మోడెమ్ ఉమేష్ గౌడ్, మేకల బిక్షపతి, పట్టేం శంకరయ్య, నడిపెల్లి శ్రీనివాసరావు, గంజి రజనీకాంత్, ఎంపీటీసీలు కేశిరెడ్డి ప్రతాప్ రెడ్డి, దుగ్యాల సునీత రాజేశ్వరరావు, మైస సుమలత బిక్షపతి, బోట్ల కవిత రవి సామ్రాట్, ఐలి శ్రీధర్ గౌడ్, నాయకులు లెంకపల్లి రవి, ఒడ్డెల రాజు, వీరబ్రహ్మం, బండారి దేవేందర్, ముడతనపల్లి శంకర్, నాగపురి శ్రీధర్, ఖ్యాతం సదయ్య, తోట రఘు, మద్ది శంకర్, సిద్ధ కర్ణాకర్ తదితరులు పాల్గొన్నారు.

# పట్టించుకోని అధికారగణం

(మొదటిపేజీ తరువాయి..)

ప్రాణాలు బలైతే అనుమతులు లేని యూటర్న్ ను మూసివేస్తారని స్థానికులు ప్రశ్నిస్తున్నారు. ఈ యూ టర్న్ వద్ద ఇప్పటికే ఏడుగురు మృతి చెందగా,ఆదివారం రాత్రి మృతి చెందిన యువకుడుతో కలిపి మృతుల సంఖ్య 8 కి చేరింది. ఇప్పటివరకు నలుగురు తీవ్ర గాయాలపాలై ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నట్లు సమాచారం.ఇప్పటికైనా జాతీయ రహదారి అధికారులు ఈ యూటర్న్ ను మూసివేయాలని స్థానిక ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.



## పలు ప్రజా సంఘాల నేతల ఆగ్రహం..

కేవలం ఒక ప్రయివేటు వెంచరు కోసం అనవరంగా ఏర్పాటు చేసిన సదరు యూటర్న్‌ను తక్షణమే మూసివేయాలని పలు ప్రజా సంఘనేతలు డిమాండ్ చేస్తున్నారు.లేదంటే అనేక మంది ప్రాణాలను బలిగొంటున్న ఆ యూటర్న్ మూసేవరకు పెద్ద ఎత్తున ఉద్యమిస్తామని స్థానిక పలు ప్రజాసంఘాల నేతలు హెచ్చరించారు.

# రూ 280.85 కోట్లతో పలు అభివృద్ధి పనులు

- వరంగల్ మహా నగరంలో పలు పనులకు ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు చేసిన మంత్రులు

**వరంగల్ జిల్లా ప్రతినిధి మార్చి 10 (నినాదం న్యూస్):** గ్రేటర్ వరంగల్ మున్సిపాలిటీ కార్పొరేషన్ పరిధిలోని వరంగల్ ఆధ్వర్యంలో నగర అభివృద్ధి లో భాగంగా ఆదివారం రూ 280.85 కోట్ల వ్యయంతో పలు అభివృద్ధి పనులకు రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్ సమాచార పౌర సంబంధాల శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, రాష్ట్ర పర్యావరణ దేవదాయ శాఖ మంత్రి కొండా సురేఖ, రాష్ట్ర పంచాయతీరాజ్ గ్రామీణ అభివృద్ధి సంస్థ శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ, నగర మేయర్ గుండు సుధారాణి, ఎమ్మెల్యేలతో కలసి ప్రారంభత్సవాలు, శంకుస్థాపనలు చేశారు.వరంగల్ లోని ఎస్ ఎన్ ఎం క్లబ్ ప్రాంగణంలో జరిగిన కార్యక్రమంలో మంత్రులు రూ 4.10 కోట్లతో పుప్పాలగుట్టలో నిర్మించిన 1500 కిలో లీటర్ల ఎలివేటెడ్ లెవెల్ సర్ఫేస్ రిజర్వాయర్ (ఈఎల్ఎస్ఆర్) ను, రూ 20 లక్షలతో ఏర్పాటుచేసిన ఫాతిమా నగర్ జంక్షన్ ను మంత్రులు ప్రారంభించారు. అదేవిధంగా రూ 272. 12 కోట్ల వ్యయంతో చేపట్టే పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేశారు. అందులో రూ. 2 కోట్లతో ఖాజీపేట, క్యుసి ఆఫీస్ (జిడబ్ల్యుఎంసి), వడ్డేపల్లి, వెంకట్రామా, నాయుడు పెట్రోల్ పంప్, టిటిడి జంక్షన్ల వద్ద అభివృద్ధి, సుందరీకరణ పనులు, రూ 2 కోట్ల వ్యయంతో బాలసముద్రం చిల్డ్రన్ పార్కు అభివృద్ధి పనులకు, 15 లక్షల రూపాయల వ్యయంతో చేపట్టే ఎంజిఎం పీడియాట్రిక్ బ్లాక్‌లో పిల్లలకు ఆట పరికరాల ఏర్పాటుకు,రూ 2కోట్లతో ఎస్ ఎన్ఎం క్లబ్, సికెఎం డివైడర్, బాలాజీ నగర్ జంక్షన్ల పరిధిలోని పలు జంక్షన్ల అభివృద్ధి, సుందరీకరణ పనులకు, రూ 3.50 కోట్ల వ్యయంతో గోవిందరాజుల గుట్ట వద్ద ఎలివేటెడ్ లెవెల్ సర్ఫేస్ రిజర్వాయర్ (ఈఎల్ఎస్ఆర్) నిర్మాణ పనులకు , రూ. 250 కోట్లతో జిడబ్ల్యుఎంసి పరిధిలో వరద నీటి ముంపు నివారణకు అభివృద్ధి పనులకు, రూ 50 లక్షలతో వరంగల్ తూర్పు నియోజకవర్గం శివనగర్ లోని 34వ డివిజన్ లోని మెట్ల బావి అభివృద్ధి కు, రూ 10 కోట్ల వ్యయంతో వరంగల్ తూర్పు నియోజకవర్గంలో అభివృద్ధి కార్యక్రమాలు, అవెన్యూ ప్లాంటేషన్ పనులకు, రూ 6.60 కోట్లతో నర్సంపేట మరియు ఖమ్మం రోడ్డులో, కరీంనగర్ మరియు ములుగు భారీ ముఖ ద్వార నిర్మాణ పనులకు వారు శంకుస్థాపన చేశారు.మంత్రి కొండా సురేఖ మాట్లాడుతూ అనేక అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపనలు చేసుకుని మీ ముందు



మాట్లాడడం గర్వంగా ఉందని, జి డబ్ల్యూ ఎం సి అధ్వర్యంలో ఆదివారం లక్ష వృక్షార్చన కార్యక్రమం ప్రారంభించడం జరిగిందని, ఈ కార్యక్రమంలో భాగంగా నగరంలో రోడ్ల వెంబడి పెద్ద ఎత్తున చెట్లు నాటడం జరుగుతుందని తెలిపారు. ఈ సంవత్సరం ఒక లక్ష చెట్లు నగర రహదారుల వెంట నాటడం లక్ష్యంగా పెట్టుకున్నామన్నారు.ప్రధాన రహదార్లు, కాలనీ రోడ్లలో ఈ కార్యక్రమం జరుగుతుందని,వచ్చే 3 సంవత్సరాలలో వరంగల్ నగరంలో పచ్చదనం పెంపొందించి హరిత నగరంగా తీర్చి దిద్దడం జరుగుతుందని,ఇందులో వరంగల్ ప్రజలు కూడా భాగస్వాములై వారి కాలనీలలో మొక్కలు నాటాలని విజ్ఞప్తి చేశారు.అలాగే వరంగల్ నగరంలోని అన్ని లేఅవుట్ ఖాళీ ప్రదేశాలను అందమైన వివిధ రకాల థీమ్ పార్కులుగా అభివృద్ధి చేయాలని నిర్ణయించడం జరిగిందని,దీనికి తోడుగా నగరంలో అన్నీ జంక్షన్లను అభివృద్ధి చేసి సుందరీకరించడం జరుగుతున్నదని మంత్రి తెలిపారు.ప్రభుత్వం ఇచ్చిన 6 గ్యారెంటీ లో మరో రెండు గ్యారెంటీలు అమలు చేయనున్నామని, ఇప్పటికే 4 గ్యారెంటీ లను అమలు చేసి ఇచ్చిన మాటను నిలబెట్టుకున్నామని, అభివృద్ధి సంక్షేమమే లక్ష్యంగా ముందుకు సాగుతున్నామని అభివృద్ధి మీద ఉన్న ఆకాంక్ష వల్ల ముఖ్యమంత్రి నగరానికి సుమారు రూ 260 కోట్ల నిధులను అందజేయడం జరిగిందని మంత్రి కొండా అన్నారు.ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే మురలినాయక్, కార్పొరేటర్లు చింతాకుల అనిల్ కుమార్, తూర్పాటి సులోచన సారయ్య, బైరబోయిన ఉమా దామోదర్ యాదవ్, గుండు చందన పూర్ణ చందర్, గుండేటి నరేందర్, పస్కుల బాబు, ముష్కమల్ల అరుణ సుధాకర్, కావేటి కవిత,పోశాల పద్మ అడిషనల్ కలెక్టర్ సంధ్యారాణి,ఆర్ డి ఓ కృష్ణవేణి,జి డబ్ల్యు ఎం సి ఎస్ ఈ లు కృషా రావు,ప్రవీణ్ చంద్ర సి ఎం హెచ్ ఓ డాక్టర్ రాజేష్ తో పాటు రెవెన్యూ పోలీస్ జిల్లా సంక్షేమ శాఖ అధికారులు, ప్రజా ప్రతినిధులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# బీఆర్ఎస్‌కు భారీ షాక్...

**కోదాడ (హుజూర్నగర్),మార్చి 10 (నినాదం న్యూస్):** ఉమ్మడి నల్గొండ జిల్లాలో బీఆర్ఎస్ పార్టీకి భారీ షాక్ తగిలింది. హుజూర్ నగర్ మాజీ ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి బీఆర్ఎస్ కు రాజీనామా చేసి ఆదివారం హైదరాబాదులో బిజెపి రాష్ట్ర నాయకుల సమక్షంలో బీజేపిలో చేరారు. గత అసెంబ్లీ ఎన్నికల్లో హుజూర్నగర్ నుండి పోటీ చేసిన ఆయన కాంగ్రెస్ అభ్యర్థి ఉత్తంకుమార్ రెడ్డి పై ఓటమి పాలయ్యారు. ప్రస్తుతం నియోజకవర్గ ఇన్చార్జిగా ఉన్న ఆయన బీఆర్ఎస్ కు షాక్ ఇచ్చి బీజేపిలో చేరారు. దీంతో జిల్లా వ్యాప్తంగా బిఆర్ఎస్కు గట్టి షాక్ తగిలిందనే చెప్పాలి. మాజీమంత్రి జగదీశ్వర్ రెడ్డి కి సైదిరెడ్డి అత్యంత సన్నిహితుడు. 2019లో హుజూర్నగర్ ఎమ్మెల్యేగా ప్రాతినిధ్యం వహిస్తున్న ఉత్తంకుమార్ రెడ్డి లోక్ సభ ఎన్నికలలో భాగంగా రాజీనామా చేయడంతో ఉప ఎన్నిక అనివార్యమైంది. ఈ క్రమంలో హుజూర్నగర్ లో బిఆర్ఎస్ పార్టీ తరఫున ఉప ఎన్నికలలో సైదిరెడ్డి గెలిచారు. తదనంతరం జరిగిన 2023 ఎన్నికలలో అదే ఉత్తంకుమార్ రెడ్డి చేతులలో భారీ మెజార్టీతో ఓడిపోవడంతో, గత కొన్ని రోజులుగా ఆయన టిఆర్ఎస్ పార్టీ కార్యక్రమాలలో సైలెంట్ గా ఉంటూ వస్తున్నారు. పార్టీ మారుతారని ప్రచారం జోరుగా సాగింది. కాంగ్రెస్ పార్టీలో ఉత్తంకుమార్ రెడ్డి ఉండడంతో ఆ పార్టీలో చేరినప్పటికీ రాజకీయంగా తనకు ఎటువంటి ప్రాధాన్యత ఉండదని, బిజెపి పార్టీలో చేరినట్లుగా ఆయన సన్నిహితులు చెబుతున్నారు. ఇదిలా ఉండగా బిజెపి పార్టీలో శానంపూడి సైదిరెడ్డి చేరడంతో... ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా మరో టిఆర్ఎస్ నేత మాజీ ఎమ్మెల్యే సైతం పార్టీలో చేరుతారని జోరుగా ప్రచారం సాగుతుంది.



# కాంగ్రెస్ ఆరు గ్యారంటీలు అమలు సాధ్యం కాదు

- దేశానికి మోడీనే గ్యారెంటీ
- ఇంకా అధికారం మత్తులోనే కేటీఆర్
- ఎంపీ బండి సంజయ్



**మల్యాల, మార్చి10( నినాదం న్యూస్) :** కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో ఇచ్చిన 6 గ్యారంటీల హామీ అమలు ఇప్పట్లో సాధ్యం కాదని, భారత దేశానికి మోడీనే గ్యారంటీ అని బిజెపి జాతీయ కార్యదర్శి, కరీంనగర్ ఎంపీ బండి సంజయ్ అన్నారు. ప్రజాహిత యాత్రలో భాగంగా ఆదివారం మల్యాల మండలంలోని తాటిపెల్లి లంబాడిపెల్లి తక్కలపల్లి మ్యాడంపెల్లి మల్యాల, పోతారం మద్దుట్ల గ్రామాలలో పర్యటించిన ఆయన ఆయా గ్రామాలలో ప్రజలనుద్దేశించి ప్రసంగిస్తూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడానికి ఆరు గ్యారెంటీ ల పేరుతో ప్రజలను మోసగించిందని విమర్శించారు. కేటీఆర్ఇంకా అధికారం మత్తులోనే ఉన్నారని,ప్రజలు చీకొట్టిన కల్వకుంట కుటుంబానికి ఇంకా బుద్ధి రాలేదని దుయ్యబట్టారు. సంక్షేమంలో దశాబ్దాల తరబడి పాలించిన కాంగ్రెస్ పాలన కంటే మోడీ ఎన్నో రేట్లు సుపరిపాలన అందిస్తున్నారన్నారు. ప్రధాని నరేంద్ర మోడీ సమయస్ఫూర్తితో ప్రజలు కరోనా మహమ్మారి బారి నుండి సురక్షితంగా బయటపడ్డారని, వేలాది రూపాయల విలువ చేసే కరోనా టీకాలను ఉచితంగా పంపిణీ చేసి ప్రజలను కాపాడుకున్న ఉత్తమ ప్రధాని నరేంద్ర మోడీ అని ఈ సందర్భంగా ఆయన కొనియాడారు. ఐదు శతాబ్దాల హిందువుల కలను నిజం చేస్తూ అయోధ్యలో శ్రీరామ మందిరం నిర్మించి ప్రజలకు అంకితం ఇచ్చిన మహానుభావుడు నరేంద్ర మోడీ అని అన్నారు. నేను ఎవరి పేరో చెప్పుకొని రాజకీయాల్లోకి రాలేదని ప్రజల కోసం చేసిన పోరాటం నన్ను నాయకుని చేసిందని, వంద కేసులు పెట్టి నన్ను నిర్బంధించినప్పటికీ ఏ రోజు కూడా వెనుకంజ వేయకుండా నిరంతరం ప్రజల కోసం పోరాడుతున్నానని ఈ సందర్భంగా బండి సంజయ్ అన్నారు.కేం ద్ర నిధులతో చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలకు మొన్నటి వరకు కెసిఆర్ ఇప్పుడు కాంగ్రెస్ పార్టీ తమ పేరు పెట్టుకుని కేంద్ర నిధులను తాము ఇచ్చినట్టు ప్రచారం చేసుకుంటున్నారని విమర్శించారు. ప్రజాహిత యాత్రలో భాగంగా ప్రజలతో మమేకమైన బండి సంజయ్ ఆరు గ్యారెంటీగా పేరుతో మోసపోయి కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి అధికారం అందించారని, ఈసారి అలా జరగకుండా బిజెపికి ఓటు వేసి నరేంద్ర మోడీని మళ్లీ ప్రధాని చేయాలని విజ్ఞప్తి చేశారు. అంతకుముందు మాజీ ఎమ్మెల్యే బొడిగ శోభ కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గంలో బండి సంజయ్ చేసిన అభివృద్ధిని ప్రజలకు వివరించారు. కార్యక్రమం లో బిజెపి జిల్లా అధ్యక్షులు సత్యనారాయణ రావు, ఉపాధ్యక్షులు బింగి వేణు, మండల శాఖ అధ్యక్షులు నేరెళ్ల శ్రవణ్ బిజెపి నాయకులు గాజుల మల్లేశం, బొబ్బిలి వెంకటస్వామి, కటకం లత,రమ తదితరులు పాల్గొన్నారు.

# ఆత్మీయ సమ్మేళనంలో ఈటల రాజేందర్

**అల్వాల్, మార్చి 10 (నినాదం న్యూస్):** కాంగ్రెస్ పార్టీ మళ్లీ దేశంలో అధికారంలో వచ్చే ప్రశ్నే లేదు. ఐదు దశాబ్దాల పైన దేశాన్ని పాలించింది కాంగ్రెస్ పార్టీ. కానీ గతంలో యూపీఏ హయాంలో ఐదేళ్ళ కాలంలో ఎంతమంది ప్రధానమంత్రులను మార్చారో మనకు తెలుసు. మళ్లీ ఇండియా కూటమి పేరుతో అతుకుల బొంతగా పార్టీలను కూడగట్టుకుని అధికారంలోకి రావాలనే ప్రయత్నం చేస్తోంది కాంగ్రెస్ పార్టీ. నేడు ప్రధాని నరేంద్రమోదీకి ప్రపంచంలోనే ఎదురులేదు. గొప్ప నాయకుడిగా నరేంద్ర మోడీ పేరు పొందారని మాజీ మంత్రి మల్కాజ్గిరి బిజెపి ఎంపీ అభ్యర్థి ఈటెల రాజేందర్ అన్నారు. ఆదివారం షామీర్పేట్ లోని తన నివాసంలో అల్వాల్ ప్రాంతానికి చెందిన ఆత్మీయ సమ్మేళనంలో పేర్కొన్నారు.ప్రజలు రాష్ట్రంలో అధికారంలో ఉన్న పార్టీకే ఓటు వేయాలనుకుంటే అది అవివేకం. కేంద్రంలో అధికారం ఉన్న పార్టీకి ఓటు వేస్తేనే పార్లమెంట్ సభ్యులకు నిధులు అందుతాయి. రాష్ట్రాభివృద్ధి శరవేగంగా సాగుతుంది. ప్రధాని మోదీకి భారత ప్రజలందరూ కుటుంబమే.వ్యక్తిగత స్వార్థం లేకుండా దేశాభివృద్ధి కోసం కృషి చేస్తున్న నాయకుడు ప్రధాని మోదీ. ఒక దేశం, ఒకే చట్టం అనే పద్ధతిని అమలు పరిచారు మోదీ. ఎంతో కాలంగా ఉన్న కాశ్మీర్ సమస్యను సునాయాసంగా పరిష్కరించారు ప్రధాని. గతంలో ప్రపంచంలో ఏడవస్థానంలో ఉన్న భారత ఆర్థిక వ్యవస్థ నేడు నాలుగవ స్థానానికి చేరింది. టెక్నాలజీ అతి వేగంగా అభివృద్ధి చెందింది. మేకిన్ ఇండియా నినాదంతో అనేక పరిశ్రమలు ఏర్పడ్డాయి.గతంలో 75 ఎయిర్ పోర్టులు ఉంటే, నేడు 150 ఎయిర్ పోర్టులు ఏర్పడ్డాయి. నేషనల్ హైవేస్ అతి వేగంగా నిర్మాణం



జరిగాయి. ఒకచోట నుండి మరొక చోటుకు అతితక్కువ సమయంలో వెళ్లగలుగుతున్నాం.కరోనా కాలంలో ప్రధాని మోదీ చూపిన చొరవ, ధైర్యం ఎంతో గొప్పవి. ప్రపంచానికి కరోనా వ్యాక్సిన్‌ను అందించిన ఘనత ఆయనదే. ప్రపంచ దేశాలన్నీ ప్రధాని మోదీ ఎక్కడికి వెళ్లినా బ్రహ్మరథం పడుతున్నారు.అతి పెద్దదైన ఈ మల్కాజ్ గిరి పార్లమెంట్ నియోజక వర్గానికి ఎన్ని కోట్ల రూపాయలు ఖర్చువుతాయో అని ఇతర పార్టీలు ఆలోచిస్తున్నారు. కానీ ప్రజలు తలుచుకుంటే ధర్మంగా ఓట్లు వేసి బీజేపీని గెలిపిస్తారని నాకు తెలుసు. ప్రధాని మోదీ కేవలం ప్రజల ఆశీర్వాదాన్నే కోరుతున్నారు.నా పార్టీ గుర్తు మీకు తెలుసు. నేనేంటో మీకు తెలుసు. గత 22 ఏళ్లుగా ప్రజాజీవితంలో ఉన్నాను. ధర్మాన్ని నిలబెట్టుకుని బీజేపీకి ఓటు వేయాలని కోరుతున్నాను. మీ అమూల్యమైన ఓటు వేసి, సంపూర్ణ ఆశీర్వాదం ఇస్తారని ఆశిస్తున్నాను.

# మాజీ ప్రధాన న్యాయమూర్తికి సన్మానం

**ఖమ్మం, మార్చి 10(నినాదం న్యూస్):** స్థానిక స్వర్ణ భారతి కళ్యాణ మండపంలో ఆదివారం సుప్రీంకోర్టు పూర్వ ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ నూతలపాటి వెంకటరమణ గారి ఆత్మీయ సమ్మేళనలో పాల్గొని, వారిని తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, జౌళి శాఖల మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరావు గారు సన్మానించారు.

# జిల్లా సమగ్ర అభివృద్ధే నా లక్ష్యం

- రూ 38.30 కోట్ల అభివృద్ధి పనులకు

మంత్రి తుమ్మల శంకుస్థాపన

**ఖమ్మం మార్చి10, ( నినాదం న్యూస్):** ఉమ్మడి ఖమ్మం జిల్లా సమగ్ర అభివృద్ధి నా లక్ష్యమని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. ఆదివారం ఖమ్మం నియోజకవర్గ పరిధిలోని రఘునాథపాలెం మండలం బూడిదంపాడు వద్ద రూ. 38.30 కోట్ల వ్యయ అంచనాలతో ఖమ్మం-ఇల్లందు రెండు లైన్ల రోడ్డు, నాలుగు లైన్ల రోడ్డుగా విస్తరణ, అభివృద్ధి పనులకు తుమ్మల శంఖుస్థాపన చేశారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ మండలంలోని భవిష్యత్ తరాలకు అవునన్నా అవసరమైన శాశ్వత అభివృద్ధి పనులు నిర్వహించేందుకు ప్రణాళిక బద్ధంగా పన్నులు నిర్వహించేందుకు అధికారల తో ఎప్పటికప్పుడు చర్యలు చేపడుతున్నట్లు ఆయన వివరించారు. ఈ కార్యక్రమంలోఎంపీపీ గౌరీ,జెడ్పిటిసి ప్రియాంక,నాయకులు రమేష్ రెడ్డి, ఎంపీటీసీహనుమంతరావు, ఖమ్మం కార్పొరేటర్ జగన్, స్థానిక మండల కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# ఘనంగా స్వామివారికి ప్రత్యేక పూజలు



**మహేశ్వరం, మార్చి 10 (నినాదం న్యూస్)**

భక్తిశ్రద్ధలతో ప్రజలందరూ స్వామివారికి ప్రత్యేక పూజలు ఘనంగా నిర్వహించాలని చైర్మన్ శ్రీరామ్ కోటయ్య అన్నారు. ఆదివారం ఆర్యవైశ్య సంఘం లాల్ దర్వాజ గౌలిపుర వారు ప్రతి నెల నిర్వహించే అమావాస్య అన్నప్రసాద కార్యక్రమము లో భాగంగా ఈరోజు మాఘ మాస అమావాస్యను పురస్కరించుకొని గౌలిపుర బతుకమ్మ బావి వద్ద గల లక్ష్మీనారాయణ స్వామి దేవాలయంలో పరమశివునికి విశేష పూజలు రుద్రాభిషేకం అనంతరం అన్నిధానాలలో కెల్ల అన్నదానం ముఖ్యం అందులో అమావాస్య రోజు శివునికి చాలా ప్రీతికరమైన రోజు ఇలాంటి పుణ్యకర్యం గత 35 నెలలు గా దాతల సహకారంతో నిర్విఘ్నంగా నిర్వహిస్తున్నామన్నారు అనంతరం ఛత్రీనాక పాత పోలీస్ స్టేషన్ వద్ద అన్నప్రసాదం నిర్వహించడమైనది కార్యక్రమం లో చైర్మన్ శ్రీరాం కోటయ్య గుప్త సలహాదారులు చీల రాములు గుప్త అధ్యక్షులు శ్రీధర మల్లికార్జున్ గుప్త ప్రధాన కార్యదర్శి , ఎన్నికైన అధ్యక్షులు సరాబు సంతోష్ కోశాధికారి కొల్కూరి నర్సింహులు ఆర్గనైజింగ్ సెక్రటరీ ఇరుకుల్ల బిక్షపతి సభ్యులు గుబ్బ శ్రీనివాస్ శిరంగి సంతోష్ విశ్వనాదం తదితరులు పాల్గొన్నారు.

# డీజేఎఫ్ జిల్లా నూతన కమిటీ ఎన్నిక

**ఆదిలాబాద్ బ్యూరో, మార్చి 10 (నినాదం న్యూస్):** కొమరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా కేకే గార్డెన్స్ ఫంక్షన్ హాల్ నందు ఆదివారం డి జె ఎఫ్ (డెమొక్రటిక్ జర్నలిస్ట్ ఫెడరేషన్) రాష్ట్ర ఉపాధ్యక్షులు కోల శ్రీనివాస్ ఆధ్వర్యంలో జిల్లా అడ్ హక్ కమిటీ ఎన్నుకుని తీర్మానించడం జరిగింది.. కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా జర్నలిస్టులు కలిసి గౌరవ అధ్యక్షులుగా అజ్మీర శ్యాం నాయక్ ను ఏకగ్రీవంగా ఎన్నుకోగా ఆసిఫాబాద్ డి జె ఎఫ్ జిల్లా అధ్యక్షుడిగా ఎం.డి. మహబూబ్ అలీ, ఉపాధ్యక్షులుగా దాగం బుచ్చయ్య,ప్రధాన కార్యదర్శిగా సోగాల గౌతమ్, సహాయ కార్యదర్శి గా మారుపాక శ్రీలత,కోశాధికారిగా ముక్క సంపత్, కార్యవర్గ సభ్యులుగా గోపినిగారి వేణు బాబు,కోట్ల వంశీ,వర్కింగ్ ప్రెసిడెంట్ గాంధార్ల సాయిబాబా,ఉపాధ్యక్షులు కోరల్ల రాజేష్,ఎండీ హతిక్,రంక రాందాస్, ప్రచార కార్యదర్శులు తోడే హరీష్ రెడ్డి,అడప అజయ్, సహాయ కార్యదర్శులుగా మ్రాజు నరేష్, కొలిపాక సాయి, కార్యవర్గ సభ్యులు జవాజి సంతోష్,ఎండి అబ్దుల్ మోసిన్,ఎండి రిజ్వానా,జుమ్మిడి హారిక,ఒడ్నాల సందీప్,సిరిపురం రాజశేఖర్,కడ్తల సాయి,తాత్సండే రజనీకాంత్, జరుపుల గోపాల్ లను ఎన్నుకోవడం జరిగింది.





## సమస్యత్మక పోలింగ్ కేంద్రాలను తనిఖీ చేసిన పోలీసు అధికారులు

● డిఎస్పి తిరుపతిరావు

**కేసముద్రం మార్చి 10 (నినాదం న్యూస్):** కేసముద్రం మండలంలోని సమస్యత్మక పోలింగ్ కేంద్రాలను మహబూబాబాద్ డి.ఎస్.పి తిరుపతిరావు, మహబూబాబాద్ రూరల్ సీఐ సర్వయ్య, ఎస్సై వంశీధర్ తదితరులు సందర్శించారు. పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో సమస్యనాత్మక పోలింగ్ కేంద్రాల వద్ద ఏర్పాటు చేయాల్సిన బందోబస్తు పై సమీక్షించారు.

## చెరువులను పరిశీలించిన ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి



**చౌటుప్పల్ మార్చి 10(నినాదం న్యూస్):** చౌటుప్పల్ మండలంలోని లక్కారం, చౌటుప్పల్, తంగడపల్లి చెరువులను పరిశీలించిన మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మునుగోడు లో చాలా కాలంగా చెరువులను పట్టించుకోనీ కారణంగా అడుగంటిపోయాయ్ అన్నారు. ప్రతి వర్షపు నీటి చుక్కను చెరువులో నింపే బాధ్యత ప్రభుత్వం పై ఉందన్నారు. గొలుసు కట్టు పద్ధతి ద్వారా అన్ని చెరువులలో నీటిని నింపాల్సిన అవసరం ఉందన్నారు. చెరువులను సుందరీ కరణ చేసి ఆహ్లాదకరంగా పార్కులను ఏర్పాటు చేయాల్సింది.బెంగుళూరు కు చెందిన ఆనంద్ మల్లిగం అనే "లెక్ మెన్ ఆఫ్ బెంగుళూర్" సిటీ గా పెరొధింన నిపుణులతో పరిశీలించడం జరిగింది.త్వరలో ప్రణాళిక సిద్ధం చేసి చెరువులను నింపి నీటి సమస్యను తగ్గిస్తాం అని అన్నారు.

## విద్యార్థులు లక్ష్య సాధనకు కృషి చేయాలి

● జిల్లా కలెక్టర్ దాసరి హరిచందన

**నల్గొండ బ్యూరో, మార్చి 10(నినాదం న్యూస్):** విద్యార్థినిలు జీవితంలో ఒక పెద్ద లక్ష్యాన్ని నిర్దేశించుకుని ఆ లక్ష్య సాధనకు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ దాసరి హరిచందన పిలుపునిచ్చారు. ఆదివారం ఆమె జిల్లా ఎస్పీ చందనా దీప్తి, డిఐజి రవి గుప్త భార్య అంజలీ గుప్త తదితరులతో కలిసి నల్గొండ జి వి గూడెం లోని తెలంగాణ సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ సొసైటీ పాఠశాల, జూనియర్ కళాశాల లో ఇంటర్మీడియట్, పదవ తరగతి విద్యార్థులకు ఏర్పాటుచేసిన ప్రేరణ తరగతులకు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ తో పాటు జిల్లా ఎస్పీ చెందిన దీప్తి ,అంజలి గుప్తాలు విద్యార్థులతో ముఖాముఖి మాట్లాదారు. జీవితంలో సాధించాల్సిన లక్ష్యాలు, అందుకు చేయాల్సిన కృషి, పట్టుదల, దీక్ష, పరీక్షల పట్ల ఉండే భయాలను తొలగించడం, ఏదైనా సాధించేందుకు ఏర్పాటు చేసుకోవాల్సిన లక్ష్యం, ఆదర్శంగా తీసుకోవాల్సిన ముఖ్యమైన వ్యక్తులు, తదిత అంశాలపై వారిని ప్రోత్సహించారు. జీవితంలో అనుకున్నది సాధించేందుకు 2 రకాల లక్ష్యాలు ఏర్పాటు చేసుకోవాలని, ఒకటి జీవిత లక్ష్యం కాగా మరొకటి పరీక్షలకు సంబంధించిన లక్ష్యాలను సాధించేందుకు విద్యార్థులు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ పిలుపునిచ్చారు. రీజినల్ కో-ఆర్డినేటర్ హెచ్. అరుణకుమారి, ప్రిన్సిపల్ డాక్టర్ లలితకుమారి, తహసిల్దారు శ్రీనివాస్ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# భువనగిరి పార్లమెంట్ బీజేపీ ముఖ్య కార్యకర్తల విస్తృతస్థాయి సమావేశం




**భువనగిరి, మార్చి 10(నినాదం న్యూస్)** భువనగిరి పార్లమెంట్ నియోజకవర్గ విస్తృతస్థాయి కార్యకర్తల సమావేశనికి ముఖ్యఅతిథిగా బీజేపి జాతీయ కార్యదర్శి సత్యకుమార్ విశిష్టా అతిథిగా డాక్టర్ బూర నర్సయ్య గౌడ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎన్ వి ఎస్ ఎస్ ప్రభాకర్ , గంగిడి మనోహర్ రెడ్డి , రాష్ట్ర జనరల్ సెక్రెటరీ కాసం వెంకటేశ్వర్లు , భువనగిరి పార్లమెంట్ ప్రభారి పానుగంటి పాపారావు పార్లమెంట్ కన్వీనర్ బందారపు లింగస్వామి మరియు రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, పార్లమెంట్ కో కన్వీనర్లు, జిల్లా అధ్యక్షులు పాశం బాష్కర్ , నంగాం వర్షిత్ రెడ్డి ,బొక్క నరసింహ రెడ్డి , ఈ సమావేశానికి హాజరైనారు. సత్యకుమార్ ప్రసంగిస్తూ నరేంద్ర మోడీ చేస్తున్నా సంక్షేమ పథకాలు మరియు అయోధ్య భవ్య రామ మందిరం నిర్మాణము, ఆర్టికల్ 370 రద్దు , త్రిపుల్ తలక్ రద్దు, ఇలా చెప్పుకుంటే పోతే చాలా పెద్దా లిస్ట్ ఉంది, ప్రపంచ దేశాలు భారతదేశం వైపూ చూస్తున్నాయి కాబట్టి రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపి ఎన్డీఏ కి 400 సీట్లు వస్తాయి కాబట్టి అందులో మన భువనగిరి ఎంపీ సీటు ఉండాలి తెలియజేశారు..భువనగిరి పార్లమెంట్ అభ్యర్థి డాక్టర్ బూర నర్సయ్య గౌడ్ ప్రసంగిస్తూ. ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన దేశాల సరసన భరతదేశాన్ని ప్రపంచ ఐదవ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా తీర్చిదిద్దిన యోధుడు భారతదేశాన్ని విశ్వగురు చేయడానికి కంకణం కట్టుకున్న నరేంద్ర మోడీ భువనగిరి సీటును గెలిచి కానుకగా అందించాలని మరియు ప్రపంచ అత్యంత ఆదరణీయన పొందిన దార్శణీకుడు నరేంద్ర మోడీ మరొకమారు నరేంద్ర మోడీ ప్రధాని అయితే భారతదేశాన్ని ప్రపంచ అగ్ర దేశంగా తీర్చిదిద్దుతాడని అన్ని సర్వేలు మరొకరు నరేంద్ర మోడీ ఫిర్ ఏక్ బార్ చార్సో 400 ఫార్ అని చెపుతూ ఈ విస్తృత స్థాయి సమావేశానికి వచ్చిన నాయకులకు కార్యకర్తలకు మార్గనిర్దేశం చేస్తూ మండల కమిటీలు బూత్ కమిటీలు శక్తి కేంద్రాలు ఇంఛార్జిలకు ప్రచార విధివిధానాలు ఏ విధంగా ముందుకు వెళ్లాలని సూచనలు సలహాలు ఇచ్చారు. ఈ కార్యక్రమానికి విచ్చేసిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదములు తెలిపారు.

# నేత్రపర్వంగా శివపార్వతుల గ్రామోత్సవం

● పురవీధుల వెంట కొనసాగిన ఊరేగింపు



**జయశంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి మార్చి 10 నినాదం న్యూస్ :** గణపురం మండల కేంద్రంలోని కాకతీయుల కళాక్షేత్రం శ్రీ భవాని సహిత గణపేశ్వరాలయం కోటగుళ్ళలో కళ్యాణ మహోత్సవం పూర్తి కావడంతో ఆదివారం సాయంత్రం నూతన వధూవరులైన శివపార్వతుల బ్రహ్మోత్సవం కోటగుళ్లు పరిరక్షణ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఆలయం నుండి ప్రారంభమైన ఊరేగింపు పురవీధుల వెంట కోలాటాలు భక్తి పాటలతో కొనసాగింది. ఈ సందర్భంగా భక్తులు శివపార్వతులకు ఎదురేగి స్వాగతం పలుకుతూ భక్తి భావంతో పూజలు నిర్వహించారు. సుమారు నాలుగు గంటల పాటు ఊరేగింపు మండల కేంద్రంలో కొనసాగింది.

## కాంగ్రెస్ పార్టీలో చేరికలు



**జగిత్యాల, మార్చి 10 (నినాదం న్యూస్):** జగిత్యాల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీలోకి భారీగా వలసలు కొనసాగుతున్నాయి. జిల్లా కేంద్రంలోని వివిధ హోదాల్లో ఉన్న ప్రముఖులు, పట్టణానికి చెందిన వివిధ కుల సంఘాల నాయకులు కాంగ్రెస్ పార్టీలో చేరుతుండగా, జగిత్యాల నియోజకవర్గంలోని సారంగాపూర్, రాయికల్, జగిత్యాల మండలం, రూరల్, అర్బన్ మండలాల నుండి వివిధ పార్టీలకు చెందిన కార్యకర్తలు, నాయకులు కాంగ్రెస్ వైపు మొగ్గు చెబుతున్నారు. రఘురాములకోట, తిమ్మాపూర్ గ్రామంలో బిఆర్ఎస్ మాజీ ఉప సర్పంచ్, బిజెపి బి ఆర్ ఎస్ నాయకులు వారి అనుచరులు కరీంనగర్ పట్టభద్రుల ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు.

## మాజీ సీఎంను కలిసిన ఎమ్మెల్యే



**జగిత్యాల, మార్చి 10 (నినాదం న్యూస్):** తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ ను ఆదివారం వారి నివాసంలో జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మాజీ సీఎం కు పుష్పగుచ్ఛం అందజేశారు. అనంతరం కేసీఆర్ హెల్త్ కండిషన్ గురించి అడిగి తెలుసుకున్న ఎమ్మెల్యే పార్టీ అంశాలపై చర్చించినట్లు పార్టీ వర్గాలు వెల్లడించాయి.

## వంజరిలో పి.హెచ్ .సి ప్రారంభం

**కొమరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి, (నినాదం న్యూస్)** కొమరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా కాగజ్నగర్ మండలంలోని వంజరి గ్రామంలో ఆదివారం రోజున జిల్లా పరిషత్ చైర్మన్ కోనేరు కృష్ణారావు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మెడికల్ అండ్ హెల్త్ అధికారులు ఎంపీపీ సిహెచ్ శంకర్ జిల్లా కోఆప్షన్ సభ్యుడు సిద్దిక్ సర్పంచులు ఎంపిటిసిలు కార్యకర్తలు పాల్గొన్నారు.



# దేశంలోని అన్ని మతాలకు స్వేచ్ఛ కల్పించిన రాజ్యాంగం

## అయోధ్యలో రామ మందిర నిర్మాణానికి రాజ్యాంగపరంగానే కోర్టు అనుమతి



**అల్వాల్, మార్చి10( నినాదం న్యూస్)** భారతదేశంలోని నిచ్చెన మెట్ల అన్ని కులమతాలకు సమాన స్వేచ్ఛను రాజ్యాంగంలో కల్పించిన ఘనత విశ్వ రత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కు దక్కుతుందని ఓయూ విద్యార్థి విభాగం జేఏసీ చైర్మన్ డాక్టర్ గడ్డం శ్రీనివాస్ తెలిపారు. మహానుభావుడు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ , మాజీ దేశ ఉప ప్రధాని బాబు జగ్జీవన్ రామ్ విగ్రహాలకు పూలమాల వేసిన అనంతరం ఆయన మాట్లాడారు . భారతదేశంలో ఉన్న హిందూ క్రిస్టియన్, ముస్లిం, సిక్కు మతాలన్నింటికీ రాజ్యాంగంలో సమాన హక్కులు కల్పించిందని అయోధ్యలో రామ మందిర నిర్మాణం కూడా సుప్రీంకోర్టు తీర్పు వల్లనే సాధ్యమైందని ఆయన వివరించారు. భారతదేశంలో నిచ్చెన మెట్ల కుల వ్యవస్థలో స్త్రీలను బానిసలుగా చూసిన వ్యవస్థను రూపుమాపి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ తొలి న్యాయ శాఖ మంత్రిగా హిందూ కోడ్ బిల్లు ద్వారా వారి ఆత్మ గౌరవం పెంచారని ఆయన గుర్తు చేశారు.అణగారిన వర్గాలలో చైతన్యం తీసుకురావడం కోసమే వారం వారం జ్ఞానమాల కార్యక్రమం నిర్వహిస్తున్నామని సీనియర్ జర్నలిస్టు ఆస శ్రీరాములు తెలిపారు . లోతుకుంటలో గత 53 వారాలుగా జ్ఞానమాల కార్యక్రమం నిర్వహిస్తున్నామని అందులో భాగంగానే నగర శివారు ప్రాంతాలైన యాప్రాల్ కౌకూరు ఓల్డ్ అల్వాల్లో జ్ఞానమాల కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని అస శ్రీరాములు వివరించారు కార్యక్రమంలో కౌకూర్ జ్ఞానమాల నిర్మాణ కమిటీసభ్యులు పోతురాజు శ్రీనివాస్, రవీందర్, వై నాగేశ్వరరావు , పీసీ తిరుపతయ్య , చార్లెస్, పి రాజేష్ ఇతర కమిటీ సభ్యులు పాల్గొన్నారు ఓల్డ్ ఆల్వాల్ లోగత 40 వారాలుగా ఓల్డ్ ఆల్వాల్ అంబేద్కర్‌నగర్‌లో మహనీయులైన జ్యోతిబాపూలే , బాబా సాహెబ్ అంబేద్కర్ విగ్రహాలకు జ్ఞానమాలవేసి నివాళులర్పిస్తున్నా రు కార్యక్రమంలో గంపల రాజయ్య, సి ఎల్ కృష్ణ, కే చందర్, అవిలయ్య, నరసింహ , ఎం సురేష్, పి రాజు, శ్రీనివాస్. అడ్వైజర్స్ వై నర్సింగ్ రావు, బి కృష్ణ, వై ఫై నరసింహ, క్యాషియర్ కే బాలయ్య, డివై కృష్ణ, ఏ రామచందర్ మాణిక్ రాజ్, డాక్టర్ శివరామకృష్ణ, కే గోపాల్,జి కృష్ణ, ఎం నర్సింగ్ రావు, వై భాస్కరరావు,చార్లెస్ రాజ్, ఆర్ రాము, పాల్గొని విజయవంతం చేశారు. ధన్యవాదములు తెలియజేస్తున్నాము.

## హిర ఫౌండేషన్ ఆధ్వర్యంలో గ్రామీణ ప్రాంత ఇమామ్‌లకు దుస్తులు



**కరీంనగర్ మార్చి 10 (నినాదం న్యూస్ ):** మరో రెండు రోజుల్లో ప్రారంభమవుతున్న పవిత్ర రంజాన్ మాసాన్ని పురస్కరించుకుని హిర ఫౌండేషన్ కరీంనగర్ ఆధ్వర్యంలో కరీంనగర్ ఉమ్మడి జిల్లాలో గ్రామీణ ప్రాంతాల్లో మస్జిద్లలో పనిచేస్తున్న ఇమామ్ లకు కొత్త బట్టలు పంపిణీ చేశారు. నగరంలోని 18వ డివిజన్ షేఖాన్ నగర్ లోని రేకుర్తి మదర్సా అరేబియా హిఫ్జుల్ ఖురాన్ లో హిర ఫౌండేషన్ మేనేజింగ్ ట్రస్టీ ముఫ్తి ఘియాస్ మొహియుద్దీన్ ఆధ్వర్యంలో సుమారు 150 మంది గ్రామీణ ప్రాంతాల్లోని మస్జిద్ లలో పని చేస్తున్న ఇమామ్ లు, మత గురువులకు వారి కుటుంబ సభ్యులకు పవిత్ర రంజాన్ మాసం సందర్భంగా కొత్త బట్టలను అందించారు. ముఫ్తి ఘియాస్ మొహియుద్దీన్ మాట్లాడుతూ, ప్రతి సంవత్సరం మాదిరిగా ఈ సంవత్సరం కూడా ఈ బృహత్తర కార్యక్రమాన్ని చేపట్టినట్లు తెలిపారు.గత 15 సంవత్స రాలుగా, కరీంనగర్ ఉమ్మడి జిల్లాలో గ్రామీణ ప్రాంతాల్లో ముస్లింలను చేరదీసి హిర ఫౌండేషన్ కరీంనగర్ ద్వారా ఇస్లామిక్ ఆధ్యాత్మిక సేవలను నిరంతరాయంగా అందిస్తున్నట్లు పేర్కొన్నారు. హిర ఫౌండేషన్ ద్వారా పవిత్ర రంజాన్ మాసంలో గ్రామీణ ప్రాంతాల్లోని పేదలకు ఉపవాస దీక్షల వెసులుబాటు కల్పించేందుకు బియ్యం,వంట సామాగ్రి,దుస్తులు సైతం పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో హాఫిజ్ అబ్దుల్ రజాఖ్ ఫైజి, హాఫిజ్ షేఖ్ అహ్మద్ హిష్జి, మౌలాన బిలాల్, హాఫిజ్ ఇమ్రాన్ బేగ్ తదితరులు పాల్గొన్నారు.

## ముల్కనూర్‌లో సావిత్రిబాయి పూలే వర్ధంతి .

### నివాళులర్పించిన అంబేద్కర్ సంఘం మండల కన్వీనర్



**భీమదేవరపల్లి మార్చి 10 (నినాదం న్యూస్):** హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం ముల్కనూర్ లోని ప్రజా గ్రంథాలయంలో సావిత్రిబాయి పూలే వర్ధంతి ఆదివారం రోజు అంబేద్కర్ సంఘం మండల కన్వీనర్ ఎల్తురి ప్రేమ్ రాజ్ ఆధ్వర్యంలో నిర్వహించారు. సావిత్రిబాయి పూలే విగ్రహానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా అంబేద్కర్ సంఘం నాయకుడు మాట్లాడుతూ అట్టడుగు వర్గాల ప్రజలకు విద్యను నేర్పి దేశానికి మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయురాలుగా దేశ చరిత్రలో నిలిచిపోయిన సంఘసంస్కర్త సావిత్రిబాయి పూలే అని అన్నారు. తన భర్త జ్యోతిరావు పూలే సాహాయంతో మహిళల కొరకు ప్రత్యేక పాఠశాలలు ఏర్పాటు చేసి మహిళలతోపాటు వితంతువులకు.విద్యను బోధించిన సంఘసంస్కర్త అన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ ఏదులపురం తిరుపతి, అంబేద్కర్ సంఘం మండల కన్వీనర్ ఎల్తూరి ప్రేమ్ రాజ్, కో కన్వీనర్ కొమ్ముల రవీందర్, వైస్ ఎంపీపీ మాడుగుల ఎజ్రా అప్పని బిక్షపతి, మాడుగుల బాబు తదితరులు పాల్గొన్నారు.

## అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుక



**అల్వాల్, మార్చి 10 (నినాదం న్యూస్)** : అల్వాల్ సర్కిల్ మచ్చ బొల్లారం 133 డివిజన్ పరిధి సూర్య నగర్ లో ఆదివారం మాజీ కోఆప్షన్ మెంబర్, బిఆర్ఎస్ పార్టీ నాయకురాలు జ్యోతి శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం, సావిత్రిబాయి పూలే వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్వాతంత్ర సమరయోధురాలు, తెలంగాణ తొలి దశ ఉద్యమ నాయకురాలు, 105 సంవత్సరాల ఉక్కు మహిళ దాండిగే జనాభాయిని శాలువాతో సత్కరించారు. కార్యక్రమంలో సావిత్రిబాయి గుర్తుచేసుకున్నారు. ఈ సందర్భంగా మహిళలకు వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించి, ఆటపాటలతో వేడుకలు జరుపుకున్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం పురస్కరించుకొని మహిళలందరినీ సన్మానించారు. ఈ కార్యక్రమంలో పుష్పమ్మ, సులోచన, సరిత, నర్సమ్మ, పద్మమ్మ, శ్రీ జయ, లలిత, కీర్తి, సారిక, లతా, సింధు, తదితరులు పాల్గొన్నారు.

## కొత్తపల్లి మండల బిఆర్ఎస్ పార్టీ సన్నాహక సమావేశం



**కరీంనగర్, మార్చి 10(నినాదం న్యూస్) :** ఆదివారం మండల వైస్ ఏంపిపి భూక్యా తిరుపతి నాయక్ ఆధ్వర్యంలో మండల బిఆర్ఎస్ పార్టీ సమావేశం.శాంతినగర్‌లో జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిగా మాజీ పార్లమెంట్ సభ్యులు బిఆర్ఎస్ పార్టీ కరీంనగర్ ఏంపి అభ్యర్థి బోయినిపల్లి వినోద్ కుమార్ హాజరై మాట్లాడుతూ, ఈ నెల 12 న ఎస్ ఆర్ ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల లో జరిగే బిఆర్ఎస్ పార్టీ కథనబేరి సభకు తరలి రావాలని పార్టీ నాయకులను కోరారు. ఈ సభకు బిఆర్ఎస్ అధినేత మాజీ ముఖ్యమంత్రి కేసిఆర్ హాజరవుతున్నారు అందువలన కార్యకర్తలు, నాయకులు అధిక సంఖ్యలో హాజరై సభను విజయవంతం చేయాలని కోరారు. బిఆర్ఎస్ అధికారం లో వున్నా పది సంవత్సరాలు పార్టీ చేసిన కార్యక్రమాలు సంక్షేమ పథకాలు ప్రజలలోకి తీసుకెళ్లి నా గెలుపుకు అందరు కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమం లో కొత్తపల్లి ఏంపిపి, పిల్లి శ్రీలత మహేష్, వైస్ ఏంపిపి భూక్యా తిరుపతి నాయక్,నాజీయా బేగం, జయప్రకాశ్ రెడ్డి, శంభోజీ సుజాత,బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## అంబేద్కర్ ఆశయా సాధనకు కృషి చేయాలి

### అంబేద్కర్ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చెప్యాల ప్రకాష్



**భీమదేవరపల్లి మార్చి10 (నినాదం న్యూస్):** పేదలకు అండగా ప్రజలందరికీ సమాన హక్కులు కల్పించే సుస్థిర రాజ్యాంగాన్ని మన అంబేద్కర్ దేశానికి అందించారని తెలంగాణ అంబేద్కర్ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చెప్యాల ప్రకాష్ అన్నారు. ఆదివారం మండలంలోని చంటయ్యపల్లి గ్రామంలో అంబేద్కర్ సంఘం మండల కన్వీనర్ లు ఎల్తూరి ప్రేమ్ రాజ్, బొల్లంపల్లి రాజు ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అంబేద్కర్ సంఘం గ్రామ నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా అంబాల తిరుపతి, ప్రధాన కార్యదర్శి అందే గణేష్, ఉపాధ్యక్షులు లింగాల సంపత్, కమిటీ సభ్యులను ఎన్నుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ అంబేద్కర్ ఆశయ సాధన కోసం కృషి చేయాలని కోరారు. అంబేద్కర్ సంఘ బలోపేతానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కో కన్వీనర్ కొమ్ముల రవీందర్, జేరిపోతుల ఐలయ్య, మాడుగుల సంపత్ కుమార్, తాడూరి చిరంజీవి , అందే రమేష్, గిన్నారపు సంపత్, అందే దయాకర్, అందే నరేష్, గిన్నారపు పోచయ్య, శంకర్, రవీందర్, సాయి, దేవేందర్ అంబేద్కర్ సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా సావిత్రిబాయి పూలే127వ వర్ధంతి వేడుకలు





**-సావిత్రిబాయి పూలే స్ఫూర్తితో మహిళలు ఎదగాలి**

**-సావిత్రి జన్మదినాన్ని మహిళా ఉపాధ్యాయ దినోత్సవంగా నిర్వహించాలి**

**-ప్రజా వాగ్గేయకారుడు రాజారాం ప్రకాష్**

**వనపర్తి జిల్లా ప్రతినిధి మార్చి 10(నినాదం న్యూస్)** వనపర్తి జిల్లా కేంద్రంలోని పాలిటెక్నిక్ కళాశాలలో సావిత్రిబాయి127వ వర్ధంతి వేడుకలు టీజేఏసీ ఆధ్వర్యంలో ఆదివారం ఘనంగా నిర్వహించారు సావిత్రిబాయి పూలే వర్ధంతి నీ పురస్కరించుకొనిచిత్రపటానికిపూలమాలలువేసిఘనం గానివాళులర్పించారుఅనంతరంప్రజావాగ్గేయకారుడు రాజారాంప్రకాష్ మాట్లాడుతూ భారతదేశ తొలి మహిళా ఉపాధ్యాయురాలు సంఘ సంస్కర్త మహాత్మ జ్యోతిరావు పూలే అర్ధాంగి సమాజ మార్పు కోరిన మానవతా మూర్తి కవయిత్రి గాయకురాలు సావిత్రిబాయి పూలే అని అన్నారుఆధునిక భారతదేశ చరిత్రలో స్త్రీపురుష మార్గదర్శకులుగా నిలిచిన మహెూన్నత దంపతులు పూలే సావిత్రి బాయి మహిళా విముక్తి ఉద్యమాలకు పునాది భారత దేశ ప్రథమ మహిళ ఉపాధ్యాయురాలు శూద్ర అతిశూద్ర పీడిత ప్రజల స్త్రీలకు తొలిసారి సామాజిక న్యాయ ఉద్యమాలు నడిపిన గొప్ప వీరవనిత . కవిగా గాయకురాలిగా కావ్య పూలే రచయితగా సంఘసంస్కర్తగా సమాజానికి ఎనలేని సేవ చేసిన ధీరవనిత సావిత్రిబాయి పూలే అని కొనియాడారు ఆధునిక భారతదేశంలో చదువుల తల్లి సావిత్రి బాయి పూలే కుల వ్యవస్థను మానవహక్కులు కోల్పోయిన శూద్ర కులాల వారికి అన్ని కులాల మహిళలకు హిందూ సమాజం ఆదిత్య వర్గాలపై శతవిధాల పోరాడిన తొలి భారతీయ విద్యావేత్త 1948లో పూణేలోని బుధవార్ పేట లో తెరిచిన మహిళా పాఠశాలలో ఉపాధ్యాయుల బాధ్యతలు చేపట్టి స్త్రీ శక్తిని నిరూపించిన మా పాఠశాలలో నలుగురు బ్రాహ్మణులు ఒక మరాఠీ గొల్ల విద్యార్థులతో మొత్తం ఆరుగురు మాత్రమే ఉండేవారు భారత భారతదేశంలో మహిళల కోసం మొట్టమొదటిసారిగా పాఠశాల స్థాపించిన విద్య దాత సావిత్రిబాయి పూలే దంపతులు అన్నారు సావిత్రిబాయి స్త్రీ విముక్తి కోసం శిరోముండనం సతీసహగమనం బాల్య వివాహం నిషేధము మద్యపాన నిషేధం నిమ్న కులాల కోసం ప్రత్యేకమైన పాఠశాలను ఏర్పాటు చేసి బాలికల కోసం ప్రత్యేక పాఠశాలలు ఏర్పాటు చేసిన మొట్టమొదటి వితంతు వివాహాలు జరిపించడం నిమ్న కులాల కోసం మహిళల కోసం ప్రత్యేకమైన అనాధాశ్రమాలు ఏర్పాటు చేయడం జరిగింది సత్యశోధక్ సమాజ్ సత్యశోధక సమాజం ద్వారా మహిళలు సమ సమాజంలో ఉన్న నిమ్న కులాలు అభివృద్ధి కోసం నిత్యం పరితపించిన మనిషిని మహాజ్ఞాని గా తీర్చిదిద్దడానికి అహెూరాత్రులు శ్రమించి న మానవతా మూర్తి సావిత్రి భాయి పూలె .. మహాత్మ జ్యోతిబా పూలే సావిత్రి బాయి పూలే మహనీయుల స్ఫూర్తితో ప్రతి దళిత బహుజన వర్గాలు చదవాలి ఎదగాలి సమాజంకోసంపాటుపడాలనిఈసందర్భంగా ప్రజావాగ్గేయకారుడురాజారాంప్రకాష్ కోరారు ఈ కార్యక్రమంలో కవి పండితుడు భూరోజు గిరిరాజాచారి శ్రేష్టుడు వ్యాఖ్యాత డాక్టర్ నాయకంటి నరసింహ శర్మతెలంగాణ వాల్మీకి సంఘంఉమ్మడి జిల్లా కన్వీనర్ మండ్ల దేవన్న నాయుడు.బాలేమియా జిల్లా మైనార్టీ నాయకుడువిశ్వబ్రాహ్మణ సంఘం నాయకులు పరమేశ్వర చారి సత్యం చారి,మాధవాచారి,రవికుమార్, సుధా నర్సింగ్ హెూమ్ అధినేత డాక్టర్ పగిడాల శ్రీనివాసరెడ్డి,ఎమ్మార్పీఎస్ అనుబంధ సంఘాల జిల్లా సమన్వయకర్త గంధం గట్టయ్య.నిరుద్యోగ జేఏసీ రాష్ట్ర కన్వీనర్ గండు శివుడు ఎంఈఎఫ్ నాయకుడు రాంబాబు యు.టి ఎఫ్.జిల్లా నాయకుడు వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు

# వ్యాయామంతోనే సంపూర్ణ ఆరోగ్యం

**-మానసికోల్లాసానికి తప్పనిసరి**

**-ఉత్సాహంగా 5కే రన్**

**-మూడు కిలోమీటర్లు రన్నింగ్ చేసిన కలెక్టర్**



**కరీంనగర్, మార్చి 10(నినాదం న్యూస్ ):**
అంతర్జాతీయ మహిళా దినోత్సవం పురస్కరించుకొని ఆదివారం కరీంనగర్ రన్నర్స్ అండ్ సైక్లిస్ట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో కరీంనగర్ లోని మానేరు డ్యాంపై 5కే రన్, వాకింగ్ కార్యక్రమాన్ని నిర్వహించారు. జిల్లా కలెక్టర్ ముఖ్య అతిథిగా హాజరై 5కే రన్ ను ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, మహిళలు ఆరోగ్యంగా ఉత్సాహంగా ఉండాలంటే ప్రతి రోజూ శారీరక వ్యాయామాన్ని చేయాలని సూచించారు. ఆరోగ్యంపై నిర్లక్ష్యంగా ఉండవద్దని పేర్కొన్నారు. బాధ్యత లు, పని ఒత్తిడి ఎక్కువ ఉండడం వల్ల మహిళలు తమ ఆరోగ్యాన్ని నిర్లక్ష్యం చేస్తున్నారని తెలిపారు. ఒత్తిడి, మానసిక సమస్యల నుంచి బయటపడాలంటే ఆరోగ్యాన్ని కాపాడుకోవడం ముఖ్యమని పేర్కొన్నారు. ఫిట్నెస్ పై కరీంనగర్ ప్రజల్లో ముఖ్యంగా మహిళల్లో అవగాహన కల్పించేందుకు కరీంనగర్ రన్నర్స్ అండ్ సైక్లిస్టు అసోసియేషన్ చేస్తున్న కృషి అభినందనీయమన్నారు. మార్కెటింగ్ శాఖ అధికారి పద్మావతి మాట్లాడుతూ మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొనాలనే ఉద్దేశంతో 5కే రన్ ను ఏర్పాటు చేశామని తెలిపారు. రన్నర్స్ అండ్ సైక్లిస్ట్ అసోసియేషన్లో సభ్యులుగా ఉన్న మహిళలు తమ దినచర్యలో సైక్లింగ్, రన్నింగ్, వాకింగ్ భాగం చేసుకోవాలని కోరారు. తెలంగాణ రెవెన్యూ ఎంప్లాయిస్ సర్వీసెస్ అసోసియేషన్ ప్రతినిధులు మంచినీరు, స్నాక్స్ అందజేశారు. సైక్లింగ్లో రాణిస్తున్న మహిళా సభ్యులను జిల్లా కలెక్టర్ సన్మానించారు. అనంతరం.జిల్లా కలెక్టర్ జెండా ఊపి 5 కే రన్ ను ప్రారంభించారు. వాకర్స్, మహిళలు, యువతీ యువకులు పెద్ద సంఖ్యలో ఈ కార్యక్రమానికి తరలివచ్చారు. వారితో కలిసి కలెక్టర్ దాదాపు మూడు కిలోమీటర్లు రన్నింగ్ చేశారు. ఈ కార్యక్రమంలో మార్కెటింగ్ అధికారి పద్మావతి, కరీంనగర్ రన్నర్స్ అండ్ సైకిలిస్టు అసోసియేషన్ అధ్యక్షుడు పసుల మహేష్, మహిళా పోలీస్ స్టేషన్ సిఐ శ్రీలత, వన్ టౌన్ సిఐ సరిలాల్, మున్సిపల్ డిప్యూటీ కమిషనర్ స్వరూపారాణి, రన్నర్ అండ్ సైక్లిస్ట్ అసోసియేషన్ సభ్యులు విమల, హేమ భట్, స్వప్న, గాయత్రి ,గీతిక, కావ్య, ఉషా ఖండాల్ పాల్గొన్నారు.

# భారత దేశ కీర్తి, ప్రతిష్టలకు కారణం మన సంస్కృతి సాంప్రదాయాలే

**-పట్టభద్రుల ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి**

**-వాల్మీకి ఆవాసానికి అన్ని విధాల సహాయ సహకారాలు**

**-గతంలో కేటాయించిన రు.5లక్షలతో పాటు మరో 10 లక్షల నిధుల కేటాయింపు**

**జగిత్యాల, మార్చి 10(నినాదం న్యూస్):** ప్రపంచ దేశాలలో భారత దేశ గుర్తింపు, కీర్తి ప్రతిష్టకు కారణం మనం ఆచరించే సంస్కృతి సాంప్రదాయాలేనని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత పట్టభద్రుల ఎమ్మెల్సీ తాటిపర్తి జీవన్ రెడ్డి అన్నారు. సేవా భారతి ఆధ్వర్యంలో గత 32 సంవత్సరాలుగా జగిత్యాల పట్టణంలో నిర్వహిస్తున్న వాల్మీకి ఆవాస విద్యాలయాన్ని పట్టదభద్రుల ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి ఆదివారం సందర్శించారు. ఈ సందర్భంగా విద్యార్థులతో ముచ్చ టిస్తూ భారతదేశ సంస్కృతి సాంప్రదా యాలు చాలా గొప్ప వని, ఏ దేశం వెళ్లినప్పటికీ మన హిందూ సంస్కృతి సాంప్రదాయాలను మరవకుండా పొగడరా నీ తల్లి భూమి భారతిని అన్న విధంగా ఉండాలని సూచించారు. భారతీయ సంస్కృతి అంటే లౌకిక వాదానికి పుట్టినిల్లు అని తెలిపారు. భారత దేశ కీర్తి ప్రతిష్టలు మనం ఆచరించే సంస్కృతి సాంప్రదాయాల్లోనే ఉన్నాయని తెలిపారు. దేశ స్వాతంత్రం కోసం ఎందరో మహనీయులు ప్రాణత్యాగం చేశారని, ఆ స్వాతంత్రాన్ని కాపాడుకోవడంతో పాటు మన సంస్కృతి సాంప్రదాయాలను కొనసాగిం పజేసేలా ఇలాంటి ఆవాస విద్యాల యాలు కృషి చేయడం అభినందనీ యమన్నారు. సుదీర్ఘ ప్రజా జీవితం గడిపిన తాను విద్యార్థి దశలో కాంగ్రెస్ పార్టీ ఆలోచన విధానాలను విభేదించే వాడినని తెలిపారు. ఎమర్జెన్సీకి వ్యతిరేకంగా కూడా పనిచేశానని చెప్పుకొచ్చారు. తాను రాజకీయ జీవితం ప్రారంభించిన 1981 లో కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నప్పటికీ ఇండిపెండెంట్ గానే పోటీ చేసి మల్యాల సమితి అధ్యక్షుడిగా గెలుపొం దానని తెలిపారు. అనంతరం తెలుగు దేశం పార్టీలో చేరి



శాసనసభ్యునిగా, మంత్రిగా పని చేశానన్నారు. ఎన్టీ రామారావును విభేదించిన తర్వాత కాంగ్రెస్ పార్టీలో చేరాల్సి వచ్చిందని తెలిపారు. దేశ విభజనకు మూలమైన ఖలిస్తాన్ ఉద్యమాన్ని అణిచివేసి, దేశ సమగ్రతను కాపాడడం కోసం అప్పటి ప్రధానమంత్రి ఇందిరా గాంధీ ప్రాణాలు అర్పించిందన్నారు. ఆపరేషన్ బ్లూ స్టార్ నిర్వహించడం ద్వారా జరిగే పరిణామాలు తెలిసినప్పటికీ దేశ సమగ్రత కోసం, దేశాన్ని ఒక్కటిగా ఉంచడం కోసం తన ప్రాణాలు సైతం లెక్కచేయని ఇందిరా గాంధీ అంటే తనకు అభిమానం ఏర్పడి కాంగ్రెస్ పార్టీలో చేరడం జరిగిందని వివరించారు. ఎన్నో పార్టీలను తన రాజకీయ జీవితంలో చూశానని తాను ఏ పార్టీలో కొనసాగినప్పటికీ ప్రజాసే వయే ప్రధానంగా పనిచేస్తున్నానని తెలిపారు. పార్టీలకతీతంగా ప్రజాసేవ చేయడం తన బాధ్యతగా అభివర్ణిం చారు. ప్రజా ప్రతినిధులు కుల సంఘా లను ఆకర్షించడం కోసం తమ నిధుల ను కేటాయించడం సర్వసాధారణ మైనదేనని అయితే కుల, మతాలకతీ తంగా విద్యార్థులను తీర్చిదిద్దే ఇలాంటి సేవా కార్యక్రమాలకు నిధులు కేటాయించడం ఆనందదాయకంగా ఉంటుందన్నారు. క్రమశిక్షణతో ఉత్తమ విద్య బోధన అందిస్తూ సంస్కృతి, సాంప్రదాయాలను కాపాడుతూ దేశ భవిష్యత్తుకు తోడ్పడే విధంగా విద్యార్థు లను తీర్చిదిద్దుతున్న వాల్మీకి ఆవాసా నికి గతంలో రు.5 లక్షలు కేటాయించానని, దీనికి తోడు మరో రు.10 లక్షలు ఆవాస నిర్మాణానికి కేటాయిస్తున్నట్లు జీవన్ రెడ్డి ప్రకటించారు. గతంలో తాను మంత్రిగా పనిచేసినప్పుడు సిరిసిల్ల జిల్లాలోని కోరెం గ్రామానికి చెందిన ఒక నిరుపేద, నిరాశ్రయ కుటుంబానికి స్వయంగా ఇల్లు కట్టించిన విషయాన్ని గుర్తు చేస్తూ ...ఇది తన ప్రజా జీవితంలో గుర్తుండిపోయే సంఘటనగా నిలిచిపోతుందన్నారు. తాను ఆర్థిక సహాయం చేసి ఇల్లు కట్టించిన ఆ కుటుంబానికి చెందిన వికలాంగ దంపతుల కుమారుడు అరవింద్ వాల్మీకి ఆవాసంలోనే చదువుతున్న విషయాన్ని తెలుసుకొని ఆ విద్యార్థిని ఆశీర్వదించారు. నిరుపేద విద్యార్థులకు గతంలో ఎలాంటి సౌకర్యాలు లేకుండా విద్య కొనసాగేదని, సేవా భారతి లాంటి సంస్థల ద్వారా ఇలాంటి ఆవాసాలు ఏర్పరిచి ఎన్నో సౌకర్యాలు కల్పిస్తున్నాయని వీటిని చక్కగా ఉపయోగించుకొని విద్యార్థులు బాగా చదువుకోవాలని సూచించారు. విద్యార్థులు క్రమశిక్షణతో చదువుకొని ఉన్నత స్థానాలకు ఎదగడమే కాకుండా భవిష్యత్తులో భారతదేశాన్ని అగ్రరాజ్యంగా తీర్చిదిద్దేలా కృషిచేయాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ గిరి నాగభూషణం, చాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షుడు కమటాల శ్రీనివాస్, ఆవాస భవన నిర్మాణ కమిటీ అధ్యక్షులు డాక్టర్ భీమనాతిని శంకర్, ఆవాస అధ్యక్ష, కార్యదర్శులు జిడిగే పురుషోత్తం, నందెల్లి మదన్ మోహన్ రావు, మల్లారెడ్డి,శ్రీనివాస్, టీవీ సూర్యం, అశోకరావు, సంపూర్ణ చారి, మధుకర్, కైలాసం, డాక్టర్ ధనుంజయ, లక్ష్మీనారాయణ, మల్లేశం, సుబ్రహ్మణ్యం, సిపెల్లి రవీందర్, నరేందర్ రావు, రాజశేఖర్, సురేష్ తో పాటు ఆవాస ప్రముఖ్ సుద్దాల మల్లేశం తదితరులు ఉన్నారు.

# చట్ట వ్యతిరేకమైన కార్యకలాపాలకు పాల్పడితే చర్యలు తప్పవు

## -పోలీస్ కమిషనర్ ఏం.శ్రీనివాసులు



**రామగిరి (పెద్దపల్లి జిల్లా) 10 నినాదం న్యూస్:** చట్ట వ్యతిరేకమైన కార్యకలాపాలకు పాల్పడితే పిడి యాక్ట్ అమలు చేస్తామని రామగుండం పోలీస్ కమిషనర్ ఏం.శ్రీనివాసులు అన్నారు. రాబోయే పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో ఆదివారం రామగిరి పోలీస్ స్టేషన్ ను పోలీస్ కమిషనర్ ఏం.శ్రీనివాసులు ఆకస్మికంగా తనిఖీ నిర్వహించారు. పోలీస్ కమిషనర్ ఎం.శ్రీనివాసులు కు ఏసీపీ మడత రమేష్, మంథని సీఐ వెంకటేశ్వర్లు, రామగిరి ఎస్సై కాత్రేపు సందీప్ కుమార్ మొక్కను అందించి ఆహ్వానం పలికారు. పోలీస్ స్టేషన్ పరిసరాలతో పాటు పోలీస్ స్టేషన్ లోని రిసెప్షన్ సెంటర్ సందర్శించి రికార్డులను పరిశీలించారు. ఈ సందర్భంగా పోలీస్ అధికారులు సిబ్బంది వివరాలు, నిర్వహిస్తున్న పనితీరు, వారికి ఏమైనా సమస్యలు ఉన్నాయా అని తెలుసుకున్నారు. పోలీస్ స్టేషన్ పరిధి బౌగోలిక పరిస్థితులు, ప్రాజెక్ట్ లు, ముఖ్యమైన ప్రదేశాలు, గ్రామపంచాయతిలు, హమ్లెట్ గ్రామాలు, పోలీస్ స్టేషన్ పరిధి గ్రామాల్లో ఎలాంటి నేరాలు అధికంగా జరుగుతున్నాయనే, వాటిని ఏ విధంగా నియంత్రణ చేయాలి అనే అంశాలను అడిగి తెలుసుకున్నారు. పోలీస్ స్టేషన్ కు వచ్చే ఫిర్యాదుదారులతో మర్యాదగా ప్రవరిస్తూ కేసుకు సంబంధించిన వివరాలను అడిగి తెలుసుకుని జాప్యం చేయకుండా పరిష్కరించాలన్నారు. పోలీస్ స్టేషన్ పరిధిలో బీట్లు, పెట్రోలింగ్ పకడ్బందీగా నిర్వహిస్తూ నేరాలను నియంత్రణ చేయాలని అన్నారు. పోలీసు సిబ్బంది ప్రతి ఒక్కరు బాధ్యతాయుతంగా ఉంటూ తమ తమ విధులు క్రమశిక్షణతో నిర్వహించాలని తెలిపారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ ఏం.శ్రీనివాసులు మాట్లాడుతూ..రామగుండం పోలీస్ కమిషనర్ గా ఛార్జ్ తీసుకున్న తర్వాత మొదటిసారిగా రామగిరి పోలీస్ స్టేషన్ లను విసిట్ చేయడం జరిగిందన్నారు. మంథని, రామగిరి పోలీసులు నేరాలు అదుపు చేసేందుకు పోలీసులు ప్రత్యేక చర్యలు చేపడుతున్నారని అన్నారు. చట్ట వ్యతిరేకమైన కార్యకలాపాలు చేసేవారిని ఉపేక్షించేది లేదని, పిడి యాక్ట్ అమలు చేస్తామని హెచ్చరించారు. ఇప్పటి నుంచి ఎలాంటి చట్ట విరుద్ధమైన చర్యలు చేపట్టిన సహించేది లేదని ప్రవర్తన మార్చుకో వాలని తెలిపారు. అక్రమ దందాలు అరికట్టేందుకు స్థానిక పోలీస్, టాస్క్ ఫోర్క్ పని చేస్తున్నాయని, చట్టవ్యతిరేకమైన చర్యలు చేసే వారిపై కేసులు కూడా చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమం లో గోదావరి ఖని ఏసీపీ మడత రమేష్ గౌడ్, మంథని సీఐ వెంకటేశ్వర్లు, మంథని ఎస్సై వెంకట కృష్ణ, రామగిరి ఎస్సై కాత్రేపు సందీప్ కుమార్ పాల్గొన్నారు.

# పంటను కాపాడుకునేందుకు రైతు భగీరథ ప్రయత్నం





**కోదాడ,మార్చి 10(నినాదం న్యూస్):** సాగు నీరు లేక పంటలు ఎండిపోతుండటంతో రైతులు ఆగమాగం అవుతున్నారు. ఉమ్మడి నల్లగొండ జిల్లా వ్యాప్తంగా రైతుల పరిస్థితి అగమ్య గోచరంగా మారింది. పంటలు కండ్ల ముందే ఎండిపోతు ఉండడంతో, రైతులు కన్నీటి పర్యంతమవుతున్నారు. చేసేదేమీ లేక కొంతమేర అయినా పంటను కాపాడుకునే ప్రయత్నంలో భాగంగా ప్రత్యామ్నాయ వైపు పరుగులు పెడుతున్నారు. వేలాది రూపాయలు వెచ్చించి వినూతనమైన ప్రయోగాల ద్వారా నీటిని తెప్పించి పొలాలకు పట్టిస్తున్నారు. నాగార్జునసాగర్ ఆయకట్టు పరిధిలోనూ సాగునీటికి కష్టంగా మారింది. కోదాడ మండల పరిధిలోని రామలక్ష్మి పురం గ్రామంలో రైతు షాగం రెడ్డి సత్యనారాయణ రెడ్డి తనకు ఉన్న మూడు ఎకరాలను భగీరథ ప్రయత్నం చేస్తూ పంటను కాపాడుకునే ప్రయత్నం చేస్తున్నాడు. భూగర్భ జలాలు అడుగంటి తన పంట పొలంలో వేసిన బావి పూర్తిగా ఎండిపోయింది. దీంతో గత్యంతరం లేక లక్ష రూపాయలు పెట్టి సొంతంగా బోరు గత వారం రోజుల క్రితం వేయించాడు. కానీ బోరు అనుకున్నట్టుగా పడకపోవడంతో ఒక ఇంచు మాత్రమే నీరు పోస్తుండడంతో ఉండటంతో పొలానికి ఏమాత్రం సరిపోక పొలం తడవడం లేదు. దీంతో రైతు ఒక వినూతనమైన ప్రయోగానికి శ్రీకారం చుట్టాడు . బావిలో టార్పాలిన్ పట్టాలు పరిచి బోర్ నుండి వచ్చిన నీటిని పట్టాలో ఒడిసి, అక్కడి నుండి మోటర్ ద్వారా రోజు పంటకు నీళ్లు పెడుతూ తన పంటను పంటను కాపాడే ప్రయత్నం చేస్తున్నాడు. తన సొంత బిడ్డ లాగా పంటను కాపాడుకునే ప్రయత్నం చేస్తున్న రైతును ప్రతి ఒక్కరు అభినందిస్తున్నారు. కోదాడ హుజూర్నగర్ నియోజకవర్గాల పరిధిలోని దాదాపు రైతుల పరిస్థితి దారుణంగా ఉంది. పంట చేతికొచ్చే దశలో బావులు ఎండిపోయి తమ పొలాలలో పశువులను మేపుతూన్నారు. మరికొందరు కొందరు తమ ప్రయత్నంలో భాగంగా బోర్లు వేయిస్తున్నప్పటికీ , భూగర్భ జలాలలో నీరు అడుగంటి పోవడంతో వేసిన బోర్లలో కూడా నీరు అనుకున్న స్థాయిలో రావటం లేదు. ప్రభుత్వం తక్షణమే స్పందించి ఒక వారం రోజులు నాగార్జునసాగర్ ఎడమ కాలవ పరిధిలోని ముక్యాల బ్రాంచ్ కి నీటి విడుదల చేసి చేతికందేపంటను కాపాడాలని , గ్రామాల్లో భూగర్భ జలాలు పెరిగి తాగునీటి సమస్య లేకుండా చేయాలని రైతుల ప్రభుత్వాన్ని కోరుతున్నారు.

# ఎండిన పొలాలు,అడుగంటిన జలాలు..

**కరీంనగర్, మార్చి 10(నినాదం న్యూస్ )**
గత పదేళ్ల కాలంలో ఎన్నడూ ఎండని బావులు, బోర్లలో భూగర్భజలాలు అడుగంటి పోవడంతోనే రైతులు బోరు బావుల్లో పైపులు దించుతున్నారని పొలాన్ని ఎలాగైన కాపాడుకోవాలని ఓ రైతు బోరు బావిలో కూలీలను పెట్టి పైపులు దింపిస్తున్న క్రమంలోనే బావుసాయి పేట కు చెందిన పంబాల భూమేష్ కరెంటు కాటుకు బలయ్యాడని మరో ముగ్గురు బాధితులు పంబల రాజు, కర్ణాల శ్రీను, కర్ణాల మమేష్ లు గాయపడ్డారని కరీంనగర్ మాజీ ఎంపీ బోయినిపల్లి వినోద్ కుమార్ అన్నారు. కరెంటు షాక్ కు గురై వేములవాడ ఏరియా ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న బాధితులను పరామర్శించి. సిరిసిల్ల ఏరియా ఆస్పత్రి మార్చురీలో పంబాల భూమేష్ మృతదేహాన్ని పరిశీలించి..కుటుంబ సభ్యులను ఓదార్చారు. ఈ సందర్భంగా మాజీ ఎంపీ బోయినిపల్లి వినోద్ కుమార్ మాట్లాడుతూ, గత పదేళ్ల కాలంలో ఎన్నడూ కూడా చెరువులు, కుంటలు ఎండలేదని రైతులకు పుష్కలంగా నీళ్లు ఉండేవని కాంగ్రెస్ ప్రభుత్వం మేడిగడ్డ బ్యారేజ్ పిల్లర్లు కుంగినాయనే సాకుతో నీళ్లు పంపింగ్ చేయకపోవడంతో భూగర్భజలాలు లేక రైతులు బోర్లలో పైపులు దింపితే నీళ్లు వస్తాయనే ఇలా చేస్తున్నరని అన్నారు. ప్రభుత్వం వెంటనే మేడిగడ్డ బ్యారేజ్ కు మరమ్మతులు చేసి గోదావరి జలాలను ఎత్తిపోయాలని కోరారు. తెలంగాణ ప్రభుత్వం మృతుడు భూమేష్ కుటుంబానికి 10లక్షల ఎక్స్ గ్రేషియా ప్రకటించాలన్నారు.

# హర్కారకు శుభాకాంక్షలు తెలిపిన కిరణ్ గౌడ్..!!

## -అంతర్గాం కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్



**గోదావరిఖని మార్చి 10 (నినాదం న్యూస్):** రామగుండం ముద్దుబిడ్డ హర్కార వేణుగోపాలరావు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ గా నియమితులై మొట్టమొదటిసారి రామగుండం గడ్డపై అడుగుపెట్టిన సందర్భంగా రామగుండం ఎమ్మెల్యే మక్కాన్సింగ్ తో కలిసి హర్కార వేణుగోపాల్ రావుకు శుభాకాంక్షలు తెలపడం జరిగింది. అంతకముందు బి పవర్ హౌస్ గడ్డ వద్ద ఘనంగా స్వాగతం పలికి అక్కడ నుండి భారీ బైక్ ర్యాలీతో రామగుండం మజీద్ టర్నింగ్ వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గౌడ సంఘం రాష్ట్ర నాయకులు సింగం సత్తయ్య గౌడ్,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పూదరి సత్తయ్య గౌడ్ ఎన్ ఎస్ యు ఐ అంతర్గా మండల ప్రెసిడెంట్ దార వేణి ప్రశాంత్, తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# బ్రిలియంట్ గ్రామర్ హై స్కూల్ లో ఘనంగా ఫేర్వెల్ డే వేడుకలు



**గోదావరిఖని మార్చ్ 10 (నినాదం న్యూస్)** పెద్దపల్లి జిల్లా రామగుండం నియోజకవర్గంలో బ్రిలియంట్ గ్రామర్ హై స్కూల్ ఫేర్వెల్ పార్టీ విద్యార్థులు ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా పదవ తరగతి విద్యార్థులకు 9 వ తరగతి విద్యార్థులకు వీడ్కోలు చెబుతూ ఆటపాటలతో విద్యార్థులందరూ ఆనందంగా సంతోషంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు తిరుపతి మాట్లాడుతూ రాబోయే కాలంలో ఉన్నతమైన స్థానంలో ఉండాలని నేటి బాలలే రేపటి పౌరులు అని ఆయన అన్నారు.

# అమెరికా పర్యటనకు వెళ్లిన ఎంఐఎం నగర అధ్యక్షుడు గులాం అహ్మద్ హుస్సేన్

**కరీంనగర్, మార్చి 10(నినాదం న్యూస్ ):**
ఎంఐఎం నగర అధ్యక్షుడు సయ్యద్ గులాం అహ్మద్ హుస్సేన్ అమెరికా పర్యటనకు వెళ్లారు.గులాం అహ్మద్ పెద్ద కూతురు వృత్తి రీత్యా డాక్టర్ గా,అల్లుడు ఇంజనీర్ గా అమెరికా లోని చికాగో లో సిరపడ్డారు. తన మనవరాళ్లను చూడటానికి, వారి పిలుపు మేరకు సతీ సమేతంగా అమెరికా వెళ్లారు. తాను విదేశీ పర్యటనకు వెళుతున్న సందర్భంగా పార్టీ బాధ్యతలను నిర్వర్తించడానికి మాజీ డిప్యూటీ మేయర్ అబ్బాస్ సమీ తో పాటు నగర ప్రధాన కార్యదర్శి బర్కత్ అలీ, జాయింట్ సెక్రటరీలు సయ్యద్ మొయిజుద్దీన్ ఖాద్రి యూసుఫ్, అతిఫ్ ఆతిన, ఖమరుద్దీన్, ఖాజా, కోశాధికారి ఇబ్రహీం అడ్వకేట్ కు బాధ్యతలను అప్పగించారు. ఎంఐఎం కార్యాలయం దారుస్సలామ్ లో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసి, అమెరికా పర్యటనకు సంబంధించిన అంశాన్ని వీరి ముందు ప్రస్తావించి, బాధ్యతలు అప్పగించినట్లు గులాం అహ్మద్ తెలిపారు. పవిత్రమైన రంజాన్ మాసంలో గులాం అహ్మద్ హుస్సేన్ ద్వారా ద్వారా నగరంలోని 75 మస్జిద్ లలో ప్రతి సంవత్సరం మాదిరిగా ఈసారి కూడా వేసవికాలం దృష్ట్యా 20 లీటర్ల కూల్ క్యాన్లు 8వాటర్ ప్లాంట్ ల ద్వారా, సుమారు 600 క్యాన్ల త్రాగునీరు అందించడం తో పాటు, ఎంఐఎం పార్టీ పక్షాన జిల్లా జైలులో రంజాన్ మాసం సందర్భంగా ఉపవాస దీక్షలు పాటించే ఖైదీలకు ఇఫ్తార్ ఫ్రూట్స్ రోజూ వారిగా నెల రోజులు అందించే ఏర్పాట్లు చేయాలని సూచించారు. గత 20 సంవత్సరాలుగా గులాం అహ్మద్ స్వంత ఖర్చులతో ప్రతి ఏడాది మాదిరిగా ఈసారి కూడా ఈద్ ఉల్ ఫితర్ రంజాన్ పండుగ రోజు జైలు లోని సుమారు 450 ఖైదీలకు కుల మతాలకు అతీతంగా చికెన్ బిర్యానీ, షీర్ ఖుర్మా సెమియా పాయసం, జానిమాజ్, తస్బీహ్, టోపీలు, ఖురాన్ మజీద్, సూరే యాసిన్ అందించే ఏర్పాట్లు చేయాలని సూచనలు చేశారు.